తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
22 ఆగస్టు 2025

పేజీలు : 08





# మట్టి వినాయకుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తాం

- పాల్కూరికి స్మృతివనంలో సౌకర్యాలు కల్పిస్తాం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్
- 'జనంసాక్షి' కథనానికి స్పందన



**పాలకుర్తి, ఆగస్టు 21(జనంసాక్షి) :** జిల్లాలోనే ముఖ్య ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పక్కనే ఉన్న పాల్కూరికి సోమనాధ స్మృతి వనాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి పరుస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్బాషాషేక్ అన్నారు. మండల కేంద్రంలోని పాల్కూరికి సోమనాధుడు స్మృతివనం పరిసరాలు ఆధ్వాన్నంగా మారడంపై సోమనాధ మన్నించు .. పేరిట గత నెల 14న జనం సాక్షిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యం లో జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశానుసారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేలు నిర్వహించి స్మృతివనం అభివృద్ధిపై అంచనాకు వచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని పాల్కూరికి సోమనాధుడు స్మృతి వనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ పర్యటన నేపధ్యంలో స్మృతివనం పరిసరాలను పంచాయతీ సిబ్బంది. శుభ్రపరిచారు. పర్యవేక్షణ కరవవడంతో ఆకతాయిలు స్మృతివనంలోకి వస్తున్నారని, మద్యం, ఇతర ఆ సాంఘీక కార్యకలాపాలు చేపడుతున్నారని అదికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పర్నిచర్, కిటికీలు ధ్వంసం కావడం. ఆధ్యాత్మిక క్షేత్రపరిసరాలు ఆధ్వాన్నంగా మారడం వల్ల అవేదన వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని, త్రాగునీటి, విద్యుత్ సౌకర్యం కల్పిసా మని ఎల్డీ ఐమాక్స్ లైట్లు, తాత్కాలిక వాచ్మెన్, స్మృతివనం సమీపంలో క్యాంటీన్ ఏర్పాటు. చిన్నపిల్లల సౌకర్యార్థం క్రీడా సామాగ్రి, గ్రీనరీ ఏర్పాటుకు కలెక్టర్ నిర్ణయించారు. రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీసులను ఆదేశించారు. స్మృతివనం బాధ్యతలను డీఆర్డీవో వసంతకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్భాషా షేక్ మాట్లాడుతూ పాలకుర్తి పుణ్యక్షేత్రానికి ప్రత్యేక చరిత ఉందని ఆధ్యాత్మిక క్షేత్రాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజల విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అత్యధికంగా భక్తులు దర్శించుకునే పాలకుర్తి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వానికి ప్రణాళిక ఉందన్నారు. ఆలయ సమీపంలో ఏర్పాటు చేసే సౌకర్యాలు ప్రజలందరికి సంబంధించినవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. ప్రాచీన కవి మిగతా 9లో..

# రైతులకు సరిపడా యూరియా అందించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు
- ఎరువుల కొరతను సృష్టించి రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట, ఆగస్టు 21 (జనం సాక్షి): రైతులకు సరిపడా యూరియా అందించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీ గోదాం వద్ద యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతులతో ఆయన మాట్లాడారు. యూరియా బస్తాల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యల పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వంలో గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడి ఎరువుల బస్తాలు తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతులు వ్యవసాయ పనులను వదులుకొని యూరియా బస్తాల కోసం ఎదురుచూడడం దురదృష్టకరమన్నారు. గత నెల రోజులుగా రైతులు యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులు సరిపడా యూరియా బస్తాలను రైతులకు అందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు చెబుతున్నారని ఎరువుల గోదాముల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మార్పులో భాగంగా కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ సర్కారేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటలో రైతులు బలవుతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీలు చిన్న దొంగ, పెద్ద దొంగలాగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3 లక్షల మెట్రిక్ మిగతా 9లో..

# భర్తను చంపిన కేసులో భార్యకు, భార్య ప్రియునికి యావజ్జీవం

**మహా ముత్తారం ఆగస్టు 21( జనం సాక్షి) :** తేదీ 21 8 2020 రోజున మహా ముత్తారం మండలం రేగుల గూడెం గ్రామానికి చెందిన మారుపాక నరసయ్య(56) వ్యక్తి తన కొడుకు అయిన మారుపాక దేవేందర్ వయసు 32 సంవత్సరాలు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి చెందినట్లుగా దానిపై విచారణ చేయవలసిందిగా అప్పుడు %బాూ% గా ఉన్న ఎస్సై సిహెచ్ శ్రీనివాస్ కి ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై అనుమానాస్పద మృతిగా %జతీ చీశీ% 126/2020 నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసే క్రమంలో ఇట్టి మృతుడి భార్య అయినా మారుపాక స్వప్న తండ్రి దేవేందర్ 33 సంవత్సరాలు ఆమె మహా ముత్తారం గ్రామానికి చెందిన లింగమల్ల కళ్యాణ్ తండ్రి రామచంద్రం 26 సంవత్సరాలు ఎస్సీ మాల అను వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకొని అట్టి అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని అతన్ని అడ్డు తొలగిస్తే వారు సంతోషంగా ఉండొచ్చు అని ఆలోచనతో మారుపాక స్వప్న మరియు ఆమె ప్రియుడైన లింగమల్ల కళ్యాణ్ ఇద్దరు కలిసి తన భర్త అయిన మారుపాక దేవేందర్ ని చంపాలని నిశ్చయించుకొని మద్యం అలవాటు ఉన్న మారుపాక దేవేందర్ ను మద్యంలో విషం కలిపి అతనితో తాగించి చంపాలనే ఉద్దేశంతో ముందస్తు పన్నాగం పన్ని లింగమల్ల కళ్యాణ్ ఒక మద్యం బాటిల్ మరియు విషాన్ని తీసుకొని వచ్చి స్వప్నకి ఇవ్వగా స్వప్న తన భర్త అయినా మారుపాక దేవేందర్ కి అట్టి మద్యం బాటిల్ లో విషాన్ని కలిపి తనతో తాగించి అది తాగడం వలన దేవేందర్ చనిపోగా మద్యం ఎక్కువై చనిపోయినట్లుగా నాటకం ఆడటం జరిగినది.కాగా పోలీసు విచారణలో పోస్టుమార్టం రిపోర్టు లో విష ప్రయోగం వలన దేవేందర్ చనిపోయినట్లుగా నిర్ధారణ కాగా అట్టి అనుమానాస్పద మృతి కేసును హత్య కేసుగా మార్పు చేసి అప్పటి కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా హోతి రామ్ నాయక్ గారు పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేసి మారుపాక స్వప్న మరియు లింగమల్ల కళ్యాణి ముద్దాయిలుగా నిర్ధారించి వారి పైన కోర్ట్ నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయగా కోర్టు మిగతా 9లో..

# పనుల జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర - 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించాలని అన్నారు. ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ప్రారంభించడం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి ఈ కార్యక్రమాలను ప్రారంభించాలని కోరారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారి శుధ్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందిం చడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించి సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి సన్మానం చేయాలన్నారు. ఫల వనాలు - వనమహొ త్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు, పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏఈలు పాల్గొన్నారు.

## టిఎస్‌జేయూలో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్టుకు 5 లక్షల ప్రమాద బీమా

- జిల్లా అధ్యక్షులు సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్



**భూపాలపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి):** జర్నలిస్ట్‌ల పక్షాన నిలిచేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (ఎన్‌యుజెఐ) అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్‌లు అన్నారు.కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్ట్‌ల పక్షాన టిఎస్‌జేయూ పోరడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించిన ఘనత మాదే అన్నారు.జర్నలిస్ట్‌ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగాటి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం,ప్రధానం కార్యదర్శి తోకల అనిల్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్‌ల సూచనతో యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు.అంతే కాకుండాటి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది.ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్ లు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.మా యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు..జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్,జిల్లా ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్ సంయుక్త కార్యదర్శి కడపక రవి,బోళ్లపల్లి జగన్ గౌడ్ ,మారపల్లి చంద్రమౌలి,దేవేందర్ పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య వాసవి నూతన భవన ప్రారంభోత్సవం



**బచ్చన్నపేట జూలై 21 (జనంసాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం లో గురువారం ఆర్యవైశ్య వాసవి నూతన భవనం తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరే షన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనం తరం ఆమె మాట్లాడుతూ సమాజంలో కలిసికట్టుగా ఉండి ఆర్య వైశ్యులు అంటే అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ చైర్మన్ ఉప్ప ల శ్రీనివాస్ గుప్తా. జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్. మండల అధ్యక్షులు కొత్తపెల్లి రాజయ్య. పట్టణ అధ్యక్షులు జిల్లా రాజయ్య. పట్టణ గౌరవాధ్యక్షులు పిన్న ఉపేందర్. చాంబర్ ఆఫ్ కామర్స్ జనగామ జిల్లా అధ్యక్షులు పోకల లింగయ్య. వి హెచ్ ఏ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్. కొత్తపల్లి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి. ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు. నల్లగోని బాలకిషన్ గౌడ్. కొత్తపల్లి కిరణ్. రమేష్. ఇజ్జగిరి రాములు. అఖిల్ మాల ఉన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో ఇంటరాక్ట్ క్లబ్ ఏర్పాటు

**పర్వతగిరి ఆగస్టు 21 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రోటరీ క్లబ్ వరంగల్ శాఖ వారు గురువారం రోజున ఇంటరాక్ట్ క్లబ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ నాజీయ సల్మా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివప్రసాద్ సెక్రటరీ ఎల్ల రాజు యూత్ సర్వీస్ డైరెక్టర్ సురేష్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీకాంత్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటరాక్ట్ క్లబ్ ను ఉపయోగించుకుంటూ వారి నైపుణ్యాలను. మెరుగుపరుచుకోవాలని అన్నారు. పుస్తక పఠనంతో పాటు విద్యార్థులకు కావాల్సిన ఇతర.నైపుణ్యాలను.పెంపొందించుకోవడానికి ఇంటరాక్ట్ క్లబ్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బుకిస్ ఫౌండర్ శ్రీనయని పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని పుస్తక పఠనం ద్వారా జీవితంలో గొప్ప మార్పు వస్తుందని అది విద్యార్థులకు ఉన్నతమైన జీవితాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ బిక్షపతి ఎమ్మార్పి సీ సీ ఓ గారె జయరాజ్ కస్తూరిబా సీఆర్ టి లు విద్యార్థిని లు పాల్గొన్నారు.

## ఎస్సై డీజే నిర్వాహకులతో సమావేశం

- ముందస్తుగా బైండోవర్



**సారంగాపూర్, ఆగస్టు 21(జనంసాక్షి):** రాబోవు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని సారంగాపూర్ మండలలో ఉన్నా డీజే నిర్వాహకులతో గురువారం ఎస్సై శ్రీకాంత్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా పరిమితికి మించి సౌండ్ సిస్టమ్స్ వినియోగించారాదని,అసభ్యకరమైన పాటలు, వివిధ రకాలైన రెచ్చ గొట్టే పాటలు,రాజకీయపరమైన పాటలు పెట్టరదని. మహారాష్ట్రకి సంబందించిన డీజేలు, పెద్ద పెద్ద బాక్స్‌లు వినియోగించారాదని తెలిపారు. ఎవరైనా, అధికారుల ఉత్తర్వులు ఉల్లంగిస్తే చట్టపరంగా చర్య తీసుకుంటామని అన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కోడూరు గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు



**జనగామ ప్రతినిధి,ఆగష్టు 21(జనంసాక్షి):** స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కోడూరు గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు గ్రామంలో ప్రగతి గ్రామైక్య సంఘానికి భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు దానికి ఎమ్మెల్యే స్పందించి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు పనులు ప్రారంభించాలని మహిళలు కోరడం జరిగింది. మహిళలతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాగంటి అంజయ్య , వార్డు మెంబర్ పూజారి మదన్మోహన్, మాజీ సర్పంచ్ జోగుగట్టయ్య , మాజీ ఎంపీటీసీ జరిగే భాస్కర్ , స్థానిక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగా నంద్‌లు గురువారం తెలిపారు. చెన్నారావుపేట, పాపయ్యపేట గ్రామాలలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లలో విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. చెన్నారావుపేట, పాపయ్యపేట సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## వార్షిక రక్షణ బహుమతుమల ప్రధానోత్సవంపై అధికారులతో జిఎం సమీక్ష



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో ఆగస్టు 30వ తేదీన నిర్వహించబోవు 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధనోత్సవ కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశం అధికారులతో జిఎం ఎం.శ్రీనివాస్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్క విభాగ అధిప తులు వారికి కేటాయించిన పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసి వేడుకల ను దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.వేడుకలలో సింగరేణి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనపడాలని దానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం సత్యనారాయణ,ఏజీఎం ఫైనాన్స్ బీభత్స,ఏరియా ఇంజనీరు సాంబశివ రావు,ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి,చిప్ప వెంకటేశ్వర్లు,ఏజెంట్లు కుర్మ రాజేందర్,రవి కుమార్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,డిజిఎంలు రాజన్న, ఆనం ద్కుమార్, హరి నారాయణ,ఇన్చార్జి డిజిఎం పర్సనల్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్




**తొర్రూరు ఆగస్టు 20(జనంసాక్షి):** భారతీయ జనతాపార్టీ(బీజేపీ)సంస్థాగత నిర్మాణం లో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ గారు ప్రకటించారు.పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో ఈరోజు జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్‌కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు .తొర్రూరు పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూరు భాగ్ (డివిజన్ )కో కన్వీనర్ గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్‌గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్‌గా భాధ్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యా ర్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమంలో ముందుండి పోరాటం సాగించాడు .2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,2015నుండి2019వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులు గా,2019 నుండి2025 వరకు బీజేపీ తొర్రూరు మున్సిపా లిటీ అధ్యక్షులుగా భాధ్యతలు విజయవంతం నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం క్రృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడుగా భాధ్యతలు అప్పగించారు. ఈసందర్బంగా పల్లె కుమార్ మాట్లా డుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడుగా భాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుకి, జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి కి,కేవీఎల్ఎన్ రెడ్డికి, విద్యా సాగర్ రెడ్డి కి,రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డికి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్‌కి క్రృతజ్ఇతలు తెలిపారు.బీజేపి పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్టపడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం క్రృషి చేస్తానని తెలిపారు.

# మహారాష్ట్ర డీజేలు పెడితే ఇక కేసులే!

- డీజేలకు పోలీసుల అనుమతి తప్పనిసరి
- డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్ ప్రతినిది(జనంసాక్షి):** గణేష్ ఉత్సవాల్లో మహారాష్ట్ర నుంచి డీజేలు తెచ్చి పెద్ద శబ్దాలు చేస్తే కేసులు తప్పవని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రా ంగం పూర్తి ఏర్పాట్లను చేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి అన్నారు . ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డీజేలకు అనుమతు లు లేవని, డీజేలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గణపతి నవ రాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద ఉపయోగించే సౌండ్ బాక్సులకు, మైక్ సెట్‌లకు డీఎస్పీ కార్యాలయం నుండి అనుమతులను పొందాలని సూచిం చారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు ఉండవని, మహారాష్ట్ర నుండి డీజే లను తీసుకువచ్చి అద్దెకు ఇచ్చే యజమానుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, డీజే లను సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత నియమ నిబంధనలను అతిక్రమిం చకుండా నవరాత్రి ఉత్సవాలను భక్తి భావనతో శ్రద్ధగా ఘనంగా నిర్వహిం చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క గణపతి మండపానికి పోలీసు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లో గణపతి ఏర్పాటు, నిమజ్జనం తేదీలు, నిమజ్జన దారి,నిర్వాహక కమిటీ సభ్యులు, వాలంటీర్లు, వాహనం, గణపతి ,మండపం ఎత్తు, వంటి వాటి వివరాలను నమోదు చేసి అనుమతులను పొందాలని సూచించారు. పోలీసు వారితో సత్సంబంధాలను కొనసాగిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దుతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు డీజేలను అనధికారికంగా మహారాష్ట్ర నుండి తీసుకువచ్చిన వారి డీజిల్ సీజ్ చేయబడతాయని తెలిపారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అనవసరంగా డీజీలకు డబ్బులు వృధా చేసుకోకూడదని సూచించారు. సౌండ్, మైక్‌లకు పోలీసు అనుమతులు తీసుకున్న తర్వాతనే అడ్వాన్స్ రూపంలో డబ్బులు చెల్లించాలని తెలిపారు.

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సందర్భముగా పీస్ కమిటి సమావేశం



**నస్పూర్ (జనంసాక్షి):** రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం ఎస్ఐ సంతోష్ ఆధ్వ ర్యంలో గురువారం ఏర్పాటు చేయడం జరగింది.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ శ్రీరాంపూర్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని సూచించారు. %https://policeportal.tspolice.gov.in/index.html% ఆన్లైన్ లింక్‌ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,పోలీస్ స్టేషన్ పరిధి,విగ్రహం ఎత్తు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండ పం ఎత్తు,కమిటీ సభ్యులు పేర్లు,వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవి ధంగా మండప నిర్వహకులు,గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరా లు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించా రు.ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధ నలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 21, (జనంసాక్షి):** ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమ వుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగు తుందని తెలిపారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబ ంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల బారులు

- మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనాన్ని ఆపి తమ గోడు వెళ్లబోసుకున్న పర్వతగిరి రైతులు



**పర్వతగిరి ఆగస్టు 21(జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో పలు కార్యక్ర మాలకు హాజరై అటువైపుగా వెళ్తున్న లిమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయా కర్ రావు గారి వాహనాన్ని ఆపిన పర్వతగిరి రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్నామని వెళ్లబోసుకోగా వెంటనే స్పందించిన మాజీమ ంత్రి ఎర్రబెల్లి దయాకర్ వరంగల్ కలెక్టర్‌కి ఫోన్ చేసి రైతుల బాధలను తెలిపి వారికి తక్షణమే ఎరువులను అందించాలని కోరగా ఈ సమస్య ను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్ మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్‌ఉన్నారు.

# మాజీ ఎంపీపీని బాపు పరామర్శ

- కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహదేవపూర్ ఆగస్టు 21 (జనంసాక్షి ):** మహదేవపూర్ మండలం నాగేపల్లి గ్రామనికి చేందిన మాజీ ఎంపీపీ గుర్సింగ బాపుకు గతవారం రోజుల క్రితం రోడ్డు యాక్సిడెంట్ అయి హై దరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేసుకోని తిరిగి తన నివాసానికి వచ్చిన అనంతరం సమాచారం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజి సింగల్ విండో చైర్మన్ వామన్ రావు ,ఆయన నివాసం వద్దకు వేల్లి అనారోగ్యంతో బాధపడుతున్న. మాజీ ఎంపీపీ గుర్సింగ బాపును పర్మామర్సించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తోందరగా కోలుకోవా లని ధైర్యం చేప్పినారు.

# ఆర్యవైశ్య వాసవి నూతన భవన ప్రారంభోత్సవం



**బచ్చన్నపేట జూలై 21 (జనంసాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య వాసవి నూతన భవనం తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో కలిసికట్టుగా ఉండి ఆర్య వైశ్యులు అంటే అందరికీ ఆదర్శ ంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా. జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్. మండల అధ్యక్షులు కొత్తపెల్లి రాజయ్య. పట్టణ అధ్యక్షులు జిల్లా రాజయ్య. పట్టణ గౌరవాధ్యక్షులు పిన్న ఉపేందర్. చాంబర్ ఆఫ్ కామర్స్ జనగామ జిల్లా అధ్యక్షులు పోకల లింగయ్య. విహెచ్ ఏ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్. కొత్తపల్లి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు నూకల బాల్రెడ్డి.ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు.నల్లగోని బాలకిషన్ గౌడ్. కొత్తపల్లి కిరణ్. రమేష్. ఇజ్జగిరి రాములు. అఖిల్ మాల ఉన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**గూడూరు,ఆగస్టు21(జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గూడూరు మండలం దామరవంచ గ్రామానికి చెందిన సనుప చంద్రయ్య కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు సనుప సుదర్శన్, రమేష్,స్వామి, జానీ, యాకుబ్ పాషా,రాజు,సుభాష్,రఫీ పాల్గొని గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి,మృతుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి,ఘన నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి ఆత్మకు శాంతి చేకురాలని వేడుకొన్నారు.అనంతరం వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు సనుప చెంద్ర య్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటు,అన్ని విధాలు గా ఆదుకుంటు ందని,వారి కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత



**చిట్యాల ఆగస్టు 21 (జనంసాక్షి):** ఇటీవల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి ప్రమాదవశాత్తు మరణించగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు 35000/-(ముప్పై ఐదువేల రూపాయల) వార్షిక ప్రీమియంతో ఆరు సంవత్సరాల క్రితం పాలసీ చేశారు. ఆ పాలసీకి సంబంధించిన బీమా క్లెయిమ్ 10,20,000/-(పదిలక్షల ఇరవై వేల రూపాయలు పెన్షన్ తో కలిపి) నామినీ చింతకింది రవికి మంజూరు చేసిన చెక్కును అందజేశారు..ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డి ఎం వరప్రసాద్, పరకాల బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా బీమా పాలసీలు ఆదాయానికి తగినంత చేసి ధీమాగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ అల్లం రాజు గారు,జంగిలి అనూష గారు,రాజేందర్,తిరుపతి గ్రామ పెద్దలు రాంరెడ్డి జనార్దన్ రెడ్డి గారు,సంస్థ ఉద్యోగులుప్రజలు పాల్గొన్నారు.

## బోనం ఎత్తినా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,ఆగస్టు 21(జనంసాక్షి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో గురువారం మారెమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.గ్రామస్తులు డబ్బు చప్పులతో,నృత్యాలతో స్వాగతం పలికారు.అంబేద్కర్ కాలనీలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి విగ్రహానికి ఫెన్సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక చింతన పెంపొందుతని ఉన్నారు.దైవ సన్నిధిలో లభించిన ప్రశాంతత ఎక్కడా కూడా లభించదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి,పరుపాటి రవీందర్ రెడ్డి,ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్ రెడ్డి,ఎండి యూసుఫ్,చందు రాము,కోల సంపత్, ఎల్లసామి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సిర్పూర్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి

- బిజెపి నాయకులు బిఆర్ ఎస్‌లో చేరిక
- మాజీ మంత్రి కేటీఆర్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్1 సిర్పూర్ నియోజకవర్గంలో వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపొంది, జెండా ఎగరవేయాలని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం నుంచి పలువురు బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, బిసి మోర్చా నాయకులు గోలెం వెంకటేశం తదితరులు బిఆర్ఎస్ లో చేరగా వారికి మాజీ మంత్రి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మళ్లీ కెసిఆర్ ముఖ్యమ ంత్రి కావాలని, అప్పుడే రైతులు, ప్రజల బతుకులు బాగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా కన్వీనర్ ఎల్.శ్యాం రావు, నాయకులు అర్షద్ హుస్సేన్,పాల్గొన్నారు.వచ్చే ఎన్నికల్లో సిర్పూర్ నుంచే పోటీ చేస్తాఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. వచ్చే దానికి సంస్థల లైనా సర్పంచులు, ఎంపీటీసీలు,, జెడ్పిటిసిలు, మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని వారిని కోరారు. మళ్లీ ఆంధ్ర నాయకులకు అధికారం కట్టబెడితే ఇక్కడి సంపదను దోచుకొని ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తారని అన్నారు. తాను సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు హామీ ఇచ్చారు.

# చనఖ - కొరట బ్యారేజ్‌ను పరిశీలించిన రైతు సంఘం బృందం

- జైనథ్ జనం సాక్షి ఆగస్టు 21 జైనథ్



**ఆగస్టు 21 (జనంసాక్షి):**మండలంలోని పెనుగంగా నదిపై నిర్మించిన కొరట చనాక బ్యారేజ్ ని, సత్నాల మండలంలోని సత్నాల ప్రాజెక్టుని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి, జిల్లా ఉపాధ్యక్షులు లంక రాఘవులు, ఎన్ స్వామి, నిర్వాసిత రైతు ఎర్రం రాజశేఖర్ లు గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ 51 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 2015లో ప్రారంభించిన పనులు నేటికి పూర్తికాలేదని,బ్యారేజి నిర్మాణం కోసం రూ.368 కోట్ల అంచనా నుండి రూ. 770 కోట్లు చేరింది. అంచనాలకు మించి ఖర్చు చేసిన ఒక్క ఎకరాకు సాగునీరు అందలేదు అని అన్నారు.16 కాలువల నిర్మాణానికి రూ.1,220 కోట్లు కేటాయించిన 3 కెనాల్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మిగతా 13 కెనాల్, సబ్ కెనాల్ పనులు ప్రారంభించలేదు.భూ సేకరణలోను వివక్ష ప్రదర్శించారు. తెలంగాణ రైతులకు 36 ఎకరాకు రూ.5.75 లక్షలు, 124 ఎకరాలకు రూ.10.30 లక్షల చొప్పున ఇస్తే, మహారాష్ట్ర రైతులకు ఎకరాకు రూ.12.50 లక్షలు చొప్పున ఇచ్చారు అని,218 మంది నిర్వాసితులకు ఇండ్లు కట్టించి ఇస్తామని నాటి సీఎం కేసీఆర్ 2017లో హామీ ఇచ్చి నేటికి మంజూరు కాలేదు అని అన్నారు. బ్యారేజి కింద 1.5 కి.మీ పొడవు కరకట్ట పనులు ఎప్పటికి ప్రారంభం కాలేదు అని బ్యారేజి పైన రక్షణ కరకట్ట పెంచకపోతే కొరట గ్రామం మునిగిపోయే అవకాశం ఉంది కావున తక్షణమే పూర్తి చేయాలి అని తెలిపారు.కొరట గ్రామం నుండి బ్యారేజి వరకు ఇప్పటివరకు కనీసం రోడ్డు కూడా వేయలేదుఅని, తక్షణం సిసి రోడ్డు పూర్తి చేయాలి అని అన్నారు. అదేవిధంగా పిప్పలకోటి ఎత్తిపోతల పథకం పనులు, హత్తిగట్ వద్ద నిర్మించిన పంపూహౌస్ పనులు ఆదిలోనే ఆగిపో యాయి. నిర్వాసితులకు కనీసం పరిహారం చెల్లించలేదు.ఆదిలాబాద్ అనగానే ఆదివాసి యోధుడు

# మల్లంపల్లి జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి

- మంత్రి సీతక్క చొరవతో పనులు పూర్తి చేసిన అధికారులు
- పనులను పర్యవేక్షించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 21(జనంసాక్షి):** హనుమకొండ నుంచి ములుగు వచ్చే 163 జాతీయ రహదారి మల్లంపల్లి ఎస్సారెస్పీ కెనాల్ పై ఉన్న బ్రిడ్జి కూలడంతో మంత్రి సీతక్క చొరవతో అధికార యంత్రాంగం సుమారు నెల రోజుల్లో బ్రిడ్జి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. జాతీయ రహదారిపై ఉన్న మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపడుతున్న నేపథ్యంలో పాత బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలకు రవాణా సౌకర్యం అగమ్య గోచరంగా మారింది. దీనితో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్‌లు స్పందించి ప్రజలకు సౌకర్యవంతం చేయాలని ఉద్దేశంతో పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్పందించిన అధికారులు కెనాల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం పూర్తయిన బ్రిడ్జి పైనుండి అన్ని రకాల వాహనాలు వెళ్లేందుకు అనుమతినిచ్చారు. ఈ సందర్భ ంగా బ్రిడ్జిపై నిర్మాణం చేసిన బీటీ రోడ్డు పనులను, బ్రిడ్జి నిర్మాణాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా జరిగిందని తెలిపారు. హనుమకొండ నుంచి వచ్చే వాహన చోదకులు బ్రిడ్జి రోడ్డుపై నుండి అన్ని రకాల వాహనాలు వెళ్ళవచ్చు అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి ఉన్నారు.

# పూర్వ విద్యార్థి స్టూడెంట్స్ డైరీ పుస్తకాలు వితరణ



**పర్వతగిరి ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో 1991బి92 ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్వేర్ గా పనిచేస్తున్న చందా బుచ్చయ్య వారి నాన్న కీర్తిశేషులు చందా వీర వెంకయ్య స్మారకార్థం తను చదువుకున్న పాఠశాలలో 300 మంది విద్యార్థులకు పదివేల రూపాయలు విలువగల" విద్యార్థి దినచర్య"పుస్తకాలను వారి అమ్మ చందా రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి గాయపులింగారెడ్డి మాట్లాడుతూ స్టూడెంట్ డైరీ కచ్చితంగా పాటించడం వల్ల ఏరోజు పాఠ్యాంశాలను ఆ రోజే చదివి పూర్తి చేయడానికి వీలవుతుందని తద్వారా విద్యార్థికి సమయాన్ని వృధా చేసే అవకాశం ఉండదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ తన ప్రియ శిష్యుడైన చందా బుచ్చయ్య ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాల విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి తనవంతు సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యురియా సరఫరా చేయకపోతే అగ్రికల్చర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**



**మరిపెడ ఆగస్టుస్ట్ 20 (జనంసాక్షి):** మరిపెడ మండల రైతులకు యూరియా సరఫరా చేసి రైతులకు అందించకపోతే మరిపెడ మండల అగ్రికల్చర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న అన్నారు బుధవారం మరిపెడ మండలం పలు గ్రామాల రైతులు యూరియా అంధక పంటల ఎర్రబారుతుందని ఆగ్రహం చెంది జాతీయ రహదారిపై మరిపెడ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు రైతులకు మద్దతుగా సిపిఎంఐ పార్టీ ఎప్పుడు పోరాడుతుందని నిరసనల్లో పాల్గొని రైతుల తరపున అలువాల రాజన్న మాట్లాడుతూ రైతులు యూరియా బస్తాలులా కోసం రోడ్డెక్కిన పట్టించుకోకుండా రైతులను మభ్య పెట్టి, లిస్టుల పేరుతో అయోమయానికి గురిచేస్తూ, రైతులను ఆగం చేస్తూ, కాలయాపన చేస్తున్నారనీ మరిపెడ మండల పిఎసిఎస్ గోదంకు యురియా వస్తుందని రెండు ,మూడు రోజుల నుంచి రైతులు ఉదయం నుంచి సాయం త్రం వరకు తిండి తిప్పలు లేకుండా ఒక యూరియా బస్తా కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి వచ్చిందనీ.గత ప్రభుత్వంలో లేని యూరియా లోటు , ఈ ప్రభుత్వం లో ఎందుకు వచ్చిందని అన్నారు, ఆధార్ కార్డుల పేరుతో ఇష్ట రాజ్యాంగ యూరియాను అమ్మకం చేస్తున్నారని, కనీసం వారం రోజులు తిరిగి న ఒక యూరియా బస్తా కూడా రాలేదని, ఇప్పటికైనా జిల్లా అధికారులు మేల్కొ ని, వ్యవసాయ అధికారులు మేల్కొని, సొసైటీ అధికారులు, చైర్మన్ చొరవతో సన్న కారు, చిన్న కారు రైతులకు సరిపడ యూరియా పంపిణీలో సహాయ పడాలని మండల అధికారులను రైతుల కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కార్మిక సంఘం మండల సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల రాకుండా ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలి

- **మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**
- **జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**




**మరిపెడ ఆగస్ట్ 20 (జనంసాక్షి):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ మండలం అనేపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ లో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగిం చాలన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవా లన్నారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవ చ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిం చారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, ఎంఎల్ హెచ్ పి సౌజన్య, సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, హెల్త్ అసిస్టెంటెంట్లు నరసయ్య, సాంబయ్య,ఆశా కార్యకర్త పార్వతమ్మ,పుష్ప, భార్గవి, కైక,సునీత,విజయ లక్ష్మి, ధనలక్ష్మి,నసీమా, గ్రామ పెద్దలు,గ్రూప్ సభ్యులు, పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వారియర్స్ నిబద్ధతతో పనిచేయాలి

- **చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు**




**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథ కాలు ప్రజలందరికీ అందేలా సోషల్ మీడియా వారియర్స్ నిబద్ధతతో పని చేయాలని చిల్పూర్ దేవస్థానచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు.చిల్పూర్ మండలంలోని పల్లగుట్టగ్రామంలోఉన్న ఫామ్ హౌస్ లో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఊరడి రాజు ఆధ్వర్యంలో ఈ రోజు చిల్పూర్ మండలం సోషల్ మీడియా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన చిల్పూర్ గుట్ట శ్రీబుగు లు వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను, స్తానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి నియోజకవర్గంలో చేపడుతున్న అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా ప్రతీఒక్క సోషల్ మీడియావారియర్ నిబద్ధతతో పని చేయాలనీ, అదే విధంగా ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను కూడా తిప్పి కొట్టే విధంగా ప్రతీ ఒక్క సోషల్ మీడియా వారియర్ పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో జాఫర్ గాడ్ మండల మాజీ జడ్పీటీసీ రాజేష్ నాయక్, చిల్పూర్ మండల మాజీ ఎంపీపీ సరిత–బాలరాజు, చిల్పూర్ మండల్ పార్టీ అధ్యక్షుడు గడ్డమిది సురేష్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం యువ రాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, మండల యూత్ అధ్యక్షుడు ఇసురం రాజు, వివిధ మండలాల సోషల్ మీడియా కో ఆర్డి నేటర్లు వివిధ మండలాల యూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# అడిషనల్ కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బాదం ప్రవీణ్



**ములుగు,ఆగస్ట్21(జనంసాక్షి):** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేం దర్‌జీని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్బంగా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసి యేషన్ సభ్యులు మహేందర్‌జీ కి పుష్ప గుచ్చము అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహేందర్‌జీని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంసిఎస్ రామ్ పతి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొముర వెల్లి హరినాథ్ మరియు జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసు దేవరెడ్డి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# భాజపా జిల్లా కార్యదర్శిగా చౌదర్పల్లి సతీష్



**లింగాల ఘణపురం, ఆగస్టు21(జనంసాక్షి):** జనగామ జిల్లా కేంద్రంలోని భాజపా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని నియమించారు. ఈ కమిటీలో లింగాల ఘణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన చౌదర్పల్లి సతీష్ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భం గా సతీష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు,జిల్లా సీనియర్ నాయకులకు మరియు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పార్టీ ప్రజలకు చేరవేయ డంలో ముందుటనని అన్నారు. అనంతరం తన తోపాటు నూతన కార్యవర్గంలో నియమితులైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాడిచర్ల పిఏసిఎస్‌పై ఆరోపణలు అర్థరాహిత్యం

- **యూరియా పంపిణిలో ఎలాంటి అక్రమాలు జరుగలేదు**
- **ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య**




**మల్హర్, ఆగష్టు 21(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలం లోని పిఎసిఎస్‌లో ఎరువుల దుకాణంలో యూరియా పంపిణిలో ఎలాంటి అక్రమాలు జరుగలేదు అని చైర్మన్ ఇప్ప మొండయ్య స్పష్టం చేశారు. గురువారం రోజున విలేక రుల సమావేశంలో మాట్లాడుతు యూరియా పంపిణిలో అక్రమాలు అని చేసిన ఆరోపణలను ఖండించారు. యూరియా పంపిణి ప్రభుత్వ నిబంధనలకు అనుకూలం గానే రైతులకు పంపిణి చేశామని తెలిపారు. యూరియా పంపిణి పై వచ్చిన ఆరోపణ లకు బహిరంగ చర్చ చేద్దామా అని పిఏసిఎస్ పాలకవర్గం, చైర్మన్ సవాలు చేశారు. వచ్చిన యూరియాకు పంపిణి చేసిన యూరియాకు ప్రతిది రికార్డ్ ఉంటుందని అన్నారు. ఎక్కడ లేని విదంగా రైతులకు ఎరువులు పంపిణి చేస్తున్న మా పై ఇలాంటి ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. వ్యవసాయ,పోలీస్ శాఖల అధికా రులు తనిఖీ చేసి రికార్డ్స్ అన్ని సక్రమంగా ఉన్నాయి అని తెలిపారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

**బచ్చన్నపేట జూలై 21 (జనంసాక్షి):** జనగాం జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో గురువారం మాలలు ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. శివశక్తుల పూనకా లతో ఊగిపోయారు అనంతరం ప్రజలు పిల్లాపాపలతో పాడి పంటలతో సుఖ సంతో షాలతో ఉండాలని పోచమ్మకు ప్రత్యేక మొక్కులు మొక్కారు,అంకిత. దీస్వత, లలిత, సువర్ణ, చంద్రమ్మ, హాసిని, రోషిని అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దాతల సాయం మరువలేనిది : జ్వాలా ట్రస్ట్

- **నిరుపేద కుటుంబానికి 15వేల రూపాయలను అందజేసిన జ్వాలా ట్రస్ట్**



**మంగపేట ఆగస్ట్ 21(జనంసాక్షి):** ఇటీవల మండలంలోని నరసింహసాగర్ గ్రామానికి చెందిన గుండ్ల లక్ష్మి అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆ కుటుంబానికి భరోసాగా నిలిచేం దుకు ముందుకు వచ్చి సామాజిక గ్రూపులో దాతల సహాయం కోరగా 15 వేల రూపాయలు సమకూరినట్టు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ తెలిపారు. దాతల సహాయం ద్వారా వచ్చిన 15 వేల రూపాయలను గురువారం మృతురాలు గుం డ్ల లక్ష్మి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, గౌరవ సలహాదారుడు కోలగట్ల నరేష్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్, వెంకన్న, సారయ్య, తాటి చంటి, వట్టం శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**మంగపేట ఆగస్ట్ 21(జనంసాక్షి):** ప్రతి ఏటా శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసినదే. ఈ క్రమంలోనే మండలంలోని చెరుపల్లి గ్రామస్తులు గ్రామ దేవతలకు బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుడులు, శివసత్తుల నృత్యాల నడుమ బోనాలను ఎత్తుకొని గ్రామదేవతలైన బొడ్రాయి, మైసమ్మ, ఎర్రమ్మ, ముత్యాలమ్మ తల్లులకుబోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ



**గణపురం, ఆగస్టు 21(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలుక పెల్లి సాంబలక్ష్మి కుటుంబానికి గురువారం వారి మేనకోడలు బోట్ల స్వప్న సతీష్‌లకు అంబేద్కర్ యువజన సంఘం చొరవ తో మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండ ల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మైనార్టీ నాయకులు ఎండి మౌలా ఎండి బహదూర్ పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల బారులు...!

• పోలీసు పహార మధ్య యూరియా పంపిణీ




**చెన్నారావుపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** యూరియా కోసం రైతులు బారులు తీరి నిలబడిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ గోదాం వద్ద గురువారం చోటుచేసుకుంది. చెన్నారావుపేట సొసైటీ గోదాం వద్దకు 444 బస్తాల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు గోదాం వద్ద ఉదయం నుండే బారులు తీరి నిలబడ్డారు. రైతులు పెద్ద ఎత్తున సొసైటీ గోదాం వద్దకు చేరుకోవడంతో సొసైటీ సిబ్బంది పోలీసుల పహార మధ్య యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. యూరియా బస్తాలు అందని రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.

## మండలంలో జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**భీమదేవరపల్లి:ఆగస్టు21(జనంసాక్షి):** మండలంలోని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భీమదేవరపల్లి మండల తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఇటీవల నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులు నుండి వచ్చిన దరఖాస్తులను వాటి పరిష్కారం గురుంచి తహశీల్దారు రాజేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రిజిస్టర్ లను పరిశీలిం చారు. హాస్టల్లో ఉన్న వంటగదిని, వంట సరుకులు, స్టోర్ రూమ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించి వంట చేసే నిర్వాహకులను ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వంగర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల వచ్చే పేషెంట్లకు అవసరమైన వైద్యా అందించాలని డాక్టర్లకు సూచించారు.

## ఎంపీడీవోగా రత్నాకర్ రావు

**ఖానాపూర్ ఆగస్టు 21 (జనంసాక్షి):** నూతన ఎంపీడీవోగా చిట్యాల రత్నాకర్‌రావు బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న రత్నాకర్ రావు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.



## గణేష్ మండపాలను ప్రజా రవాణా ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లే విధంగా నిర్మించుకోవాలి

**భూపాలపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి):** భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొం దించిందని వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే భూపాలపల్లి జిల్లా పోలీసు గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు వాలంటరీలు ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల్లో శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజేలను ఏర్పాటు చేయ రాదు. విద్యాసంస్థలకు, హాస్పిటల్స్‌కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్ర మే ప్లే చేయాలి. గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువు లు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసు లకు సమాచారం అందించాలి. పోలీసు వారు సూచించిన నియమాలను నిబంధన లను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు సహకరించవలసిందిగా ఎస్పీ గారు కోరారు.



## ముగిసిన ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ

**పర్వతగిరి ఆగస్టు 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు, సీసీలకు విఓఏ లకు మండల స్థాయి శిక్షణ పూర్తి అయినట్లుగా మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మరియు ఐకేపీ ఏపీఎం ఆదరసంది రాజీర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యా అవకాశము పొందని 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం లక్ష్యంతో ఉల్లాస్ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు క్లస్టర్ స్థాయి మరియు గ్రామ స్తాయిలో పనిచేసే సీసీ (కమ్యూనిటీ కోఆర్డినేటర్స్)వీఓఏ (విలేజ్ ఆర్గనైస్ అసిస్టెంట్) లది ముఖ్య పాత్ర అని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా 8 వ తరగతి ఆ పైన చదువుతున్న విద్యార్థులు, పట్టాభద్రులు విశ్రాంత ఉద్యోగులు తదితర విద్యావంతులు సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులు గా సామాజిక చైతన్య కేంద్రాలలో బోధిస్తారని తెలిపారు. వడ్లకొండ ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న టి శ్రీధర్ గౌడ్ దౌలత్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న బి. కుమారస్వామి అను ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి శిక్షణను అందించారు. మండల స్థాయి లో శిక్షణ పొందిన వారు తిరిగి గ్రామాల్లో శిక్షణను అందించి బోధకుల సహాయంతో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుతూ చదవడం,రాయడం అంకెలు గుర్తించడం లాంటి కనీస సామర్థ్యాలతో కూడిన విద్యను బోధించడం జరుగునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపీఓ శేషు డి పిఎంఫాం (డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్) వరలక్ష్మి, ఏపీయం ఫాం సారయ్య, కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ. బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పి రమేష్ బాబు , వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు సీసీలు, వీఓఏలు ఎమ్మార్సి సీఆర్‌పిలు ప్రవీణ్, రజిత. సుధ, లోకేష్, సంధ్య సీసీఓ జయరాజ్ పాల్గొన్నారు.




## నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

• చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ

**చెన్నారావుపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ అన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని సీనియర్ ఉపాధ్యాయులు, విఓఏలకు చెన్నారావుపేట హైస్కూల్‌లో నవ భారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలు, ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్యపై శిక్షణను ఇచ్చారు. ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం పాఠశాల విద్యా అవకాశం పొందని 15 సంవత్సరాలు పై బడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం అలాగే ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువు మానేసిన విద్యార్థులను ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి, ఇంటర్ విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు, వి ఓఏలు తప్పకుండా ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయిలో పకడ్బందీగా అమలు చేసి ఉల్లాస్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను జిల్లా డి ఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్ సందర్శించి ఉల్లాస్, టాస్, వయోజన విద్య, నిరంతర విద్య పై పలు విషయాలను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంను జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించి నవ భారత్ సాక్షారతా కార్యక్రమం ను సీసీఈ డేటా, ఆ డైస్ ప్లస్ డేటా, ఎఫ్ఆర్ ఎస్, టాస్, ఉల్లాస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు టీ.వి.సత్యనారాయణ, కొమురయ్య, స్థానిక ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, రవీందర్ రెడ్డి, ఏపిఎం తిలక్ కుమార్, ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు, వెంకన్న, సునీత, ఉమాశంకర్, కట్టస్వామి, నాగుల శ్రీనివాస్, ఉమారాణి,సత్య పూర్ణిమ, కృష్ణమూర్తి, నిర్మల, సిసిలు కట్టయ్య, మాణిక్యం, జ్యోతి, సీఆర్ పిలు సంపత్, స్వామి, బాలు, ఎంఆర్సి సిబ్బంది అశోక్, యాదగిరి, పాల్గొన్నారు.




## తెలంగాణ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం

**భూపాలపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి):** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహ అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాధికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం ప్రొసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.



# కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై నిర్లక్ష్యం వహిస్తుంది

- **ఎమ్మెల్యే దొంతి యూరియా కొరత మీద సమీక్ష నిర్వహించలేదనడం పెద్ది అవివేకం**
- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్**



**చెన్నారావుపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై నిర్లక్ష్యం వహిస్తుందని నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి యూరియా కొరత మీద సమీక్ష సమావేశం నిర్వహించలేదనడం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అవివేకమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుండి ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రావాల్సిన వాటా 1.7 లక్షల టన్నులని కాని 1.21 లక్షల టన్నుల యూరియా ఇచ్చిందన్నారు. మే నెలలో 1.6 లక్షల టన్నులకి కేవలం 0.88 లక్షల టన్నులు మాత్రమేనని జూన్ నెలలో 1.7 లక్షల టన్నులకు గాను 0.98 లక్షల టన్నులు మాత్రమే వచ్చిందని జులై నెలలో 1.6 లక్షల టన్నులు రావలసి ఉండగా 1.43 లక్షల టన్నులు మాత్రమే వచ్చిందని ఆగస్ట్ నెలలో 1.7లక్షల టన్నులు రావలసి ఉండగా 0.82 లక్షల టన్నులు మాత్రమే వచ్చిందని ఆయన అన్నారు.కాని అవగాహన లేని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రైతులను ఉసి గొల్పి రోడ్డు పై బైటాయించి అధికారుల కాళు మొక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది యూరియా కొరత ఏర్పడిందని సోషల్ మీడియా వేదికగా అబద్ధపు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.అబద్ధపు ప్రచారాన్ని తెలంగాణ రైతాంగానికి తెలియజేయడానికి మేము ఎప్పుడూ సంసిద్ధంగానే ఉంటామని తెలిపారు. చెన్నారావుపేట మండల ప్రాంత రైతులంతా చాలా చైతన్యవంతులని వారికి అన్ని విషయాలపై అవగాహన ఉంటుందన్నారు.కాని బిఆర్ ఎస్ చేస్తున్న విష ప్రచారాన్ని రైతులు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. అంతే కాదు దేశంలోని 29 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలని అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకే సరిపడ యూరియాను సరఫరా చేసి మన తెలంగాణ రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయడంలో జాప్యం చేస్తూ రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని మండిపడ్డారు. గత రెండు నెలల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి మన రాష్ట్రానికి రావాల్సినటువంటి 5 లక్షల టన్నుల ఎరువులను సరఫరా చేయాలని పలుమార్లు విన్నవించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిన్న కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నటువంటి తరుణంలో ఎంపీలందరూ కూడా యూరియా కొరత నియంత్రించాలని పార్లమెంట్ ముందు తమ నిరసనను వ్యక్తపరిచి మరో మారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి తెలంగాణకు రావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎంపీలు త్వరలోనే తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించబడిన 5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కొట్లాడి సాధించారని త్వరలోనే రాష్ట్రానికి యూరియా సమృద్ధిగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై నిర్లక్ష్యపు వైఖరి వదిలి తక్షణమే యూరియా కొరతను నివారించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్, మాజీ ఎంపీటిసి రమాబాయి మైబుసింగ్ రాథోడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మాజీ సర్పంచ్ మాధారపు బాస్కర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్, గోవింద్ నాయక్, నాయకులు బొంత శ్రీను, కుండె కుమార స్వామి, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్, ఆరోగ్యం, హంస భద్రయ్య, సాంబరాజు, కోల విజయ్, షేక్ ఫయాజ్, వీరు, సమ్మయ్య, శివ, రమేష్, శివ, రాజు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఇబ్బంది పడుతున్న రైతులు

- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పాలనలో సరిపడ యూరియ దొరకక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.మండలంలోని ఇప్పగూడెం గ్రామం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లా డుతూ గడిచిన20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు కళ్ళు మూసుకుని కూర్చున్నారని రైతుల సమస్యలపై ఒక్క సమీక్ష కూడా చేయని స్థితి ఏర్పడిందని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ మూడు నెలల ముందుగానే లక్షల క్వింటాళ్ల యూరియా తీసుకొచ్చి రైతులకు ఇబ్బంది రాకుండా చూసేవారని, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమై,నిజానికి రైతులను మళ్లీ లైన్లలో నిలబెట్టే రోజులు తెచ్చారు అని వ్యాఖ్యానించారు.గత 10 సంవత్సరాల్లో కేసీఆర్ ప్రభుత్వం2.80 లక్షల కోట్లు అప్పు చేసి దాదాపు 4 లక్షల కోట్ల ఆస్తులు సృష్టించిం దని, ఆ అప్పులతో ఎన్నో కట్టడాలు ,అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అయితే రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల్లోనే 2 లక్షల కోట్లు అప్పు చేసి, ఢిల్లీకి కప్పం కడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి నీళ్లను ఆంధ్రకు తరలిస్తూ చంద్రబాబు కు గురుదక్షిణ ఇస్తున్నారని, ఇది తెలంగాణ రైతాంగా నికి మోసం చేసినట్లేనని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి పని చేయకుండా, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నారని, రాజ్యాంగంపై గౌరవం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు.ప్రజలు సరైన సమయం కోసం ఎదురు చూస్తు న్నారని, రాబోయే రోజుల్లో కర్రుకాల్చి వాత పెట్టే తీర్పు ఇస్తారని కాంగ్రెస్ మోసపూరిత పాలనను ఇక ప్రజలు సహించరని స్పష్టంగా చెబుతున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మారపాక రవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, నాయకులు ఆకుల కుమార్, అక్కెనపల్లి బాలరాజు, ఇనుగాల నరసింహారెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, మహేందర్ రెడ్డి, కనకం గణేష్, మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేష్ పెసరు సారయ్య, మహబూబ్ పాషా, చింత శ్రీనివాస్, హీరా సింగ్, జయపాల్, రాజు, పాల్గొన్నార

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 21 (జనంసాక్షి ):** స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేశిని సతీష్ తల్లి దేశిని లలిత ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం గ్రామానికి చేరుకొని మృతురాలి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంఅందజేసి దేశిని లలిత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించరు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు దేశిని రమేష్, దేశిని సతీష్, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, రాపో లు శివ చరణ్ రెడ్డి, ఐలోని సుధాకర్ గౌడ్, బొంగోని యాదగిరి గౌడ్, ఉమ్మగోని రాజు,మార్క శ్రీనివాస్ గౌడ్, బూరు నరేందర్, కోతి రాములు, ఐలోని మల్లేశం, సానాది రాజు, ఎడమ కట్ట మల్లు, పోకల నారాయణ, నర్రె ములచేరాలు, కోరుకొ ప్పుల మధు, ఐలోని రాజు, పొన్నం రఘు,ఐలోని రవి, ఐలోని శ్రవణ్, నీల రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా బిజెపి
## మీడియా కన్వీనర్‌గా కాదుగాయ రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** జనగామజిల్లా బిజెపి మీడియా కన్వీనర్‌గా చిల్పూర్ మండలంలోని వంగలపల్లి గ్రామానికి చెందిన కాదుగాయ రమేష్‌ను నియమించడం జరిగింది అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా మీడియా కన్వీనర్‌గా నూతనంగా ఎన్నికైన కాదుగాయ రమేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోేఎతానికి కృషి చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ కి, మాజీ మంత్రి గుండె విజయ రామారావుకి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజి రెడ్డికి, చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ కి, జిల్లా మండల బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముల్కనూరు నూతన ఎస్సైగా
## బాధ్యతలు స్వీకరించిన రాజు




**భీమదేవరపల్లి:ఆగష్టు21(జనంసాక్షి):** ముల్కనూర్ నూతన ఎస్సైగా ఎం. రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గీసుకొండ ఎస్సైగా పనిచేస్తూ ముల్కనూ ర్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న నంద్రు సాయి బాబు వర్ధన్నపేటకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై సాయిబాబు ను పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిం చిన రాజు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని,శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరి ంచాలని కోరారు.అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్
## ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ



**పాలకుర్తి, ఆగస్టు 21 (జనంసాక్షి):** మండలంలోని దర్దేపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డైరీలను పంపిణీ చేయడం జరిగింది. అజ్జూరి రజిత (శ్రీరామ్‌ఫైనాన్స్) జన్మదినం సందర్భంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులు రోజువారీ పనులను నిర్దేశించుకోవాలని,డైరీ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా దుంపల సంపత్



**పాలకుర్తి, ఆగస్టు 21 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన దుంపుల సంపత్ ను నియమించినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు సౌడ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎంపికైన దుంపల సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా కార్యదర్శిగా పదవి కట్టబెట్టి, నా నియామకానికి సహకరించిన భారతీయ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, కేవీఎల్ రెడ్డి, ఉడుగుల రమేష్, విద్యాసాగర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమన్,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, రానున్న రోజుల్లో రాష్ట్ర పార్టీ, జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో పార్టీ బలోపేతం చేసే విధంగా నడుస్తూ రాష్ట్ర, జిల్లా పార్టీ సహకారంతో ప్రజా సమస్యల సాధికారత దిశగా పనిచేస్తానని తెలిపారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలకు గడువు పెంపు

- **ప్రిన్సిపాల్ యంసుధాకర్**



**నిర్మల్ రూరల్,ఆగస్టు21(జనంసాక్షి):** 2025-26 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బిఏ,బీకాం,బీఎస్సీ కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై ఆగస్టు 30 వరకు గడువు పొడిగించినట్లు అభ్యాస కుల సహాయ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ యు. గంగాధర్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ మొదలైన కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థు లందరూ ఓపెన్ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులని తెలి పారు. సమతా ఫ్రీ షిప్ కార్యక్రమం ద్వారా ఆదివాసీలు,ఆదిమతెగలు,శారీరక వికలాం గులు,ట్రాన్స్ జెండర్ లకు ఉచిత విద్యను అందజేస్తుందని తెలిపా రు.దరఖా స్తులను ఆన్లైన్ ద్వారా యూనివర్సిటీ వెబ్సైట్లో చేసుకో వచ్చుని, రెండవ,మూడవ సంవత్సర విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులు చెల్లించాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 7382929703 నెంబర్ని సంప్రదించాలని తెలిపారు.

## అనంతపేట కేజీబీవీ పాఠశాలలో పారిశుద్ధ కార్యక్రమం



**నిర్మల్ రూరల్, ఆగస్టు21(జనంసాక్షి):** నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట కేజీబీవీ పాఠశాలలో గురువారం పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ సిబ్బంది పాఠశాలలో పిచికారి నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ ఎంపీఓ కే.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా పరిశుద్ధ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఉన్నారు.

# ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులుగా గాండ్ల రాజశేఖర్



**ఖానాపూర్ రూరల్ 21 ఆగష్టు(జనంసాక్షి):** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఖానాపూర్కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఖానాపూర్ ప్రెస్క్లబ్ అధ్యక్షుడు గాండ్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన యూనియన్ సమావేశంలో గాండ్ల రాజశేఖర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా రెండవ సారి జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రాజశేఖర్ను జర్నలిస్టులతో పాటు వివిధ రాజకీ య పార్టీల నాయకులు అభినందించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాలకుర్తిలో మంజూరి చేయాలి



**పాలకుర్తి, ఆగస్టు 21(జనంసాక్షి):** ఇంటిగ్రేటెడ్ స్కూల్ను నియోజకవర్గ కేంద్రమైన పాలకురిలోనే మంజూరి చేసి నిర్మాణ పనులు చేపట్టాలని, భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ను పాలకుర్తికి కాకుండా కొడకండ్లకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ను వెలిశాల క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్నారని, పాలకుర్తి నియోజవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొడకండ్లలో నిర్మించడం వల్ల వెలిశాలకు కొడకండ్లకు కేవలం మూడు కీలోమీటర్లు దూరం మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. స్థానిక పెద్దలు గమనించి పాలకుర్తిలోనే ఇం టిగ్రేటెడ్ స్కూల్ను నిర్మిస్తే ఇక్కడి విద్యార్థులకు విద్యా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొడకండ్లలో నిర్మించాలనే నిర్ణాయాన్ని మార్చువాలని కోరారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**జైనథ్ ఆగస్టు 21 (జనంసాక్షి):** జైనథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జైనథ్ బేల సత్నాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారి చేతుల మీదుగా మరియు డిసిసిబి చైర్మన్ ఆడ్డీ బోజారెడ్డి దీపాయిగూడ ఎంపీటీసీ లోకా కరుణాకర్ రెడ్డి గారి చేతులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బిజెపి కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు బీదవారికి ఎంతో లాభదాయకంగా తోడ్పడుతుందని అని అడిగారు

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస రావు**



**బెల్లంపల్లి, ఆగష్టు 21, (జనంసాక్షి)**
పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు సూచించారు. గురువారం ఆయన బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పండుగలు వచ్చిన ప్రజలందరూ కులమత బేధం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి విగ్రహాలు పెట్టేవారు దారికి అడ్డంగా పెట్టకూడదని, సౌండ్ సిస్టం పోలీసు వారి అనుమతి తీసుకొని నిర్దేశించిన సమయంలో భక్తి పాటలు పెట్టుకోవాలని సూచించారు. మసీదులు ప్రార్థన సమయంలో ఒకరికొకరు పోటీ పడకుండా సహకరించుకుంటూ ఆ సమయంలో చూసి సౌండ్ సిస్టం తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి మండపం వద్ద సంబంధిత వాలంటీర్లు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని, ఎలాంటి అసంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ప్రతి రోజు మా సిబ్బంది ఆధ్వర్య ంలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు,పాల్గొన్నారు.

# మతాలకతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

- **ఏఎస్పి రాజేష్ మీనా**



**ఖానాపూర్ ఆగస్టు 21 (జనంసాక్షి):** గణేష్ ఉత్సవాలను మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో కలసిమెలసి జరుపుకోవాలని ఏఎస్పీ రాజేష్ మీనా అన్నారు. బుధవారం స్థానిక ఎఎంకె ఫంక్షన్ ప్లాజాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు మాట్లాడిన విషయాలను గమనించిన ఆయన అన్నింట అధికారులు సహకరిస్తారని దానికి తోడు ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహ కులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. విద్యుత్ శాఖ వారు విద్యుత్ తీగలను సరిగా చూసుకోవాలని, రోడ్డు, నిమజ్జనం వద్ద గోదావరి తీరంలో బారిగెడ్ల విషయంలో మున్సిపల్ అధికారులు చూసుకుంటారని చెప్పారు. మండపాల నిర్వాహకులు గణేష్ ఉత్సవాలలో శోభ యాత్ర రోజు రక్షణ గా ఉండాలని, నినాదాలు ఇతరులను కించపరిచే విధంగా ఉండకూడదని ఆయన అన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే వ్యవస్థ ఒకరిద్దరితోనే చెడిపోతుందని యువతను గణేష్ మండపాల నిర్వాహకులు నియంత్రణలో పెట్టి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. పోలీస్ శాఖ వారికి మండపాల సభ్యులు సహకరించాలని సూచించారు. అనంతరం గణేష్ విగ్రహాల శోభాయాత్ర రూట్ మ్యాప్ను ఏఎస్పి రాజేశ్ మీనా అధికారులతో కలిసి పరిశీలించారు. సిహెచ్.అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో రత్నాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, విద్యుత్ శాఖ ఏఈ రామ్ సింగ్, ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్ర రాజ్యం సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, వీడీసీ అధ్యక్షుడు బిసి రాజన్న లతోపాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, గణేష్ మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టియుడబ్లుజె ఆందోళన



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు21,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు దశల్లో ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, గాండ్ల రాజశేఖర్ను జాతీయ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇంటి స్థలాల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, నిర్మల్ జిల్లాలో మాత్రం ఈ ప్రక్రియలో పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించడానికి, మొదటి దశగా ఈ నెల 25వ తేదీన మండల స్థాయిలో నిరసన చేపట్టాలని నిర్ణయించారు. ఆ రోజు అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయలన్నారు రెండో దశలో, ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ డిమాండ్లను కలెక్టర్కు విన్నవించాలని నిర్ణయించారు. ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేసి, జిల్లా మహాసభను నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి,, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పూసల పోశెట్టి,వేణుగోపాల్, రాచమల్ల రాజశేఖర్, టి. రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్దా మనోజ్, సట్ల హనుమన్లు , ప్రచార కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు షిండే మహేష్, కొల్లి రాజేశ్వర్, డిఎస్ మధు పలువురు జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమారస్వామి యాదవ్

**చిట్యాల ఆగస్టు 21 (జనంసాక్షి)** యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్య క్షులుగా మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన పంచిక కుమారస్వామి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యాదవ మహాసభ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి యాదవ నాయకులను రాజకీయంగా ప్రోత్సహించెందుకు కృషి చేస్తున్నందుకుగాను అతనిని యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు .కాగా నూతనంగా ఎన్నుకోబడిన పంచిక కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్ కు జిల్లా అధ్యక్షులు జన్ను సదయ్య యాదవ్కు కృతజ్ఞతలు తెలిపారు.



# జీవో 49 రద్దు, పోడు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన ఆగదు

**4వ రోజు ఎమ్మెల్యే దీక్షకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంఘీభావం**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనంసాక్షి) :** ఫారెస్ట్ కన్జర్వేషన్ రిజర్వ్ జీవో నెంబర్ 49 రద్దు చేసేవరకు బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేస్తున్న ఆందోళన ఆగదని , అలాగే పోడు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళనలు కొనసాగుతాయని బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి తెలిపారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు గత 4 రోజులుగా చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు ఎమ్మెల్సీ అంజి రెడ్డి సంఘీభావం తెలిపారు. జీవో నెంబర్ 49 కింద 339 గ్రామాల చెందిన రైతుల యొక్క 2 లక్షల 70 వేల ఎకరాలకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం గతం మే నెలలో జీవో నెంబర్ 49 విడుదల చేసింద పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో బిజెపి ఎమ్మెల్యేలు, ఆదివాసి, గిరిజన, గిరిజన ఇతర ప్రజల ఆందోళనతో తాత్కాలికంగా ప్రభుత్వం జీవనం వెనక్కి తీసుకుందని తెలిపారు. మళ్లీ స్థానిక ఎన్నికల తర్వాత జీవోను అమలు చేసే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హరీష్ బాబు చేస్తున్న దీక్షకు బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. మన జిల్లాలో రోడ్లు, గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనులకు 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకుండా, అభివృద్ధిని కుంట పరుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే హరీష్ బాబు దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఎ మాజీ, తదితరున్నారు.

**ఎమ్మెల్యే దీక్షకు వెలువల సంఘీభావాలు..!**

జీవో నెంబర్ 49 రద్దు చేయాలని, పోడు భూముల రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వా హరీష్ బాబు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. పి ఆర్ టి యు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాయకులు దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు ఇంటి వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. అలాగే ఆర్య సంక్షేమ సంఘం నాయకులు సైతం ఎమ్మెల్యే మద్దతు ప్రకటించారు. ఈ విధంగా పలు కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు , రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజల నుంచి ఎమ్మెల్యే చేస్తున్న దీక్షకు పెద్ద ఎత్తున సంఘీభావలు, మద్దతులు లభిస్తున్నాయి.

**ఎమ్మెల్యే హరీష్ బాబుకు వైద్య పరీక్షలు :**

నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు కు జిల్లా వైద్యాధికారి సీతారాం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే నిరవధిక నిరాహార దీక్ష చేస్తుండడంతో ఎమ్మెల్యే యొక్క బిపి, షుగర్ లెవెల్స్ ను జిల్లా వైద్యాధికారి పరీక్షించారు.

## రైతులకు సరిపడా యూరియా అందించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

టన్నుల యూరియా కొరత ఉన్నదని ప్రకటించారన్నారు. రెండు జాతీయ పార్టీల నుంచి 816 మంది ఎంపీలు గెలిచి తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని అన్నారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని ఎరువుల కొరతను సృష్టించి రేవంత్ సర్కార్ రైతులను అరిగోస పెడుతుందన్నారు. కురువృద్ధుల నుంచి పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల వరకు యూరియా కోసం క్యూ లైన్ లలో నిలబడడం చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. తక్షణమే రైతులకు సరిపడా యూరియా బస్తాలను అందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, మాజీ ఎంపీపీ జక్క అశోక్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమారస్వామి, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచులు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, బోడ సమ్ము నాయక్, మాజీ ఎంపిటిసిలు చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, ధారావత్ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, భూక్య రవీందర్, కుసుమ నరేందర్, ములుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య, బుర్ర సుదర్శన్ గౌడ్, గుర్రం రవి, మంతుర్తి అన్వేష్, చింతం మహేందర్, జంగిలి రాజు, బోడ రవి, మాదారపు శ్రీనివాస్, పరకాల రాజన్న, భూక్య కిషన్ నాయక్, ఎరుకల రాజ్ కుమార్, మూడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తాం

సోమనాధుడు స్మృతివనాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజలు బాధ్యతతో వ్యవహరించి స్మృతివనాన్ని కాపాడుకోవాలని కోరారు. పాలకుర్తితో పాటు వల్మిడి.బమ్మెర' ఆధ్యాత్మిక ఆలయాలను అభివృద్ధి పరుస్తామని వెల్లడించారు. ఆయన వెంట డీపీవో ఎన్. స్వరూప, డీఆర్డీవో పీడీ వసంత, ఏపీడీ నూరోద్దీన్, పీఆర్ డీఈ రామలింగాచారి ఎంపీడీవో రవీందర్, ఆర్ ఐ రాకేష్, తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియా అందించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఎంసిపిఐ(యు)జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్**




**గూడూరు,ఆగస్టు21(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత,కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరి వల్ల రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో పూర్తిగా వైపల్యం చెందాయని ఎంసిపి ఐ(యు)జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు.గురువారం గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐ (యూ)పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సమర్థత వలన,కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరి వల్ల రాష్ట్ర రైతులకు సరిపడా సకాలంలో యూరియా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అయన ధ్వజమెత్తారు.రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉండగా,ఇప్పటి వరకు కేవలం 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా అయిందని,దీనితో తెల్లవారుజామునే రైతులు పిఎసిఎస్ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తూ,క్యూ లైన్ లో నిలుచున్న రైతులందరికీ యూరియా అందకపోవడంతో రైతులు వేసిన వరి,మొక్కజొన్న,పత్తి,తదితర పంటలకు అదును దాటుతుందని,రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపించి,అందులో ఇద్దరు మంత్రులు కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ,రాష్ట్ర రైతాంగానికి యూరియా కావాలని తెలంగాణ రైతుల గురించి మాట్లాడకపోవడం సరైనది కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి,రైతులకు సరిపడా యూరియా సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

## టచ్ హాస్పిటల్ డాక్టర్ కు అంతర్జాతీయ గౌరవం



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి) :** మంచిర్యాల్ జిల్లా కేంద్రంలోని టచ్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ రాజేష్ బుర్కుండే కు మలేషియాలోని కౌలాలంపూర్ నగరంలో మే 4-5, 2026 తేదీలలో జరగనున్న 4వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కార్డియాలజీ అండ్ కార్డియోవాస్కులర్ రీసెర్చ్ లో స్పీకర్‌గా ఎంపికయ్యారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు, పరిశోధకులు పాల్గొనబోతున్నారు. భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్న డాక్టర్ రాజేష్ కార్డియాలజీ రంగంలో తన అనుభవం, పరిశోధనలపై ముఖ్యమైన ప్రసంగం ఇవ్వనున్నారు. మంచిర్యాలలోని టచ్ హాస్పిటల్ డాక్టర్లు ఇప్పటివరకు అనేక ప్రొసీజర్స్ విజయవంతంగా పూర్తి చేసి అనేకమంది ప్రాణాలను రక్షించారు. ప్రత్యేకంగా ఇక్కడ ఉన్న అత్యాధునిక అడ్వాన్స్డ్ క్యాత్ లాబ్ ద్వారా అనేక హృదయ సంబంధిత అత్యవసర సేవలను విజయవంతంగా అందిస్తున్నారు.డాక్టర్ రాజేష్ బుర్కుండే ఎంపిక, టచ్ హాస్పిటల్ అందిస్తున్న అద్భుతమైన సేవలకు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు లభించడం మా అందరికీ గర్వకారణం.డాక్టర్ రాజేష్ బుర్కుండే , టచ్ హాస్పిటల్ టీమ్‌కి , టచ్ హాస్పిటల్ యజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## భర్తను చంపిన కేసులో భార్యకు, భార్య ప్రియునికి యావజ్జీవం

విచారణలో భాగంగా పోలీసువారి తరపున ఏ.శ్రీనివాస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు తన వాదనలు వినిపించగా ఆట్టి వాదనలతో ఏకీభవించిన డిస్టిక్ సెషన్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు ఇరువురు ముద్దాయిలకు జీవిత కాల కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించగా ఇట్టి ఇరువురు ముద్దాయిలను చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలించడం అయినది ఈ సందర్భంగా కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్సై సిహెచ్ శ్రీనివాస్ సిఐ హాతీ రామ్, సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్రస్తుత కాటారం డిఎస్పి సూర్యనారాయణను, కాటారం సిఐ నాగార్జున రావును, ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ ని మరియు కోర్టులైజన్ ఆఫీసర్ గా ఉన్న జి వెంకన్న ఏఎస్ఐని కోర్టుపిసి కె రమేష్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే అభినందించారు.

## మండపాలకు అనుమతి తప్పనిసరి

**బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్**



**బెల్లంపల్లి, ఆగష్టు 21, (జనంసాక్షి) :** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ కోరారు. గురువారం ఆయన శాంతి కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన **https://policeportal.tspolice.gov.in** ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకొని, అనుమతి పొందిన తరువాతనే మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ సమాచారం కేవలం మండపాలా నిర్వహణ, భద్రత, పోలీసు బందోబస్తు ఏర్పాటుకు ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఉండాలన్నారు. నిర్దేశిత సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రజా రవాణా, ట్రాఫిక్, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థల యజమాని, సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. మండప నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ఈసమావేశంలో నెన్నెల ఎస్సై కే ప్రసాద్, సిబ్బంది, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

**ములుగు ప్రతినిధి, ఆగష్టు 21(జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా 2025 ఆగష్టు 22 తేదీన "పనుల జాతర" కార్యక్రమం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎం శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీలలో ఇప్పటికే పూర్తయిన పనులను ప్రారంభించడం తో పాటు, కొత్త పనులకు భూమి పూజలు చేయబడతాయని తెలిపారు.

## త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు

**ములుగు ప్రతినిధి, ఆగష్టు 21(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్ర నిర్వాహకులతో యుఐడిఏఐ ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పైన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్, చిరునామా నమోదు, పేరులో సవరింపులు, పుట్టిన తేదీలో సవరింపులు, కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. యుఐడిఏఐ హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్ ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చినారు. 18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి మరియు అనాధ పిల్లలకి మరియు ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు.